వంశీకృష్ణ

# ఒక దేశం రెండు పద ప్రయోగాలు



# ఒక దేశం రెండు పదప్రయోగాలు

వంశీకృష్ణ

పాలపిట్ట–బుక్స్
హైదరాబాద్

# OKA DESAM RENDU PADA PRAYOGALU

*(Anthology of Poems)*

by **Vamsheekrishna**
Mobile: 94199 59062

© Poet

First Edition : October 2011

For Copies : Palapitta Books
# 16-11-20/6/1/1
# 403, Vijayasai Residency
Saleem Nagar, Malakpet
Hyderabad - 500 036
PH: 040-2767 8430
palapittabooks@gmail.com

Printed at : Vipla Computer Services
*(Designers & Multicolour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044
Ph: 040-27677078, 27676910
viplavision@gmail.com

Price : ₹ **60**

# ఈ కాలం అడిగిన కవితలు

వంశీకృష్ణ కొత్త కవితా సంపుటం 'ఒక దేశం రెండు పద ప్రయోగాలు'కు ముందుమాట రాయమని అడిగి చాలా రోజులయింది. క్షమించరానంత ఆలస్యం చేశాను. రాతప్రతి పంపిన వెంటనే చదివేసినా, ఆ పనికి నేను తగనేమో అనే విచికిత్సలో ఆ అలస్యం. కాని 'డబ్బుపిట్ట' సంపుటానికి ముందు నుంచీ పదిహేను సంవత్సరాలకు పైగా ప్రపంచీకరణ ఇతివృత్తం మీద వంశీకృష్ణ రాస్తున్న కవిత్వం చదువుతున్న అభిమానిగా, ఈ నాలుగు మాటలు రాయడానికి సాహసిస్తున్నాను. దీన్ని లాంఛనమైన ముందుమాటగా కాక ఒక ఆత్మీయ స్పందనగా మాత్రమే భావించాలని కోరుతున్నాను.

'ఒక దేశం రెండు పద ప్రయోగాలు'ను వంశీకృష్ణే మూడు అధ్యాయాలుగా విభజించి ప్రవేశపెడుతున్నారు. దేవుడి పాలనలో... శీర్షిక కింద ఇరవైమూడు కవితలు, ఆమెలో ఒక పూలతోట ఉండేది శీర్షిక కింద పదిహేను కవితలు, చిత్రనిద్ర శీర్షిక కింద పన్నెండుకవితలుఉన్నాయి. మొదటి అధ్యాయం ప్రధానంగా ప్రపంచీకరణ, రాజ్యహింస, తెలంగాణ వంటి రాజకీయార్థిక అంశాలతో ఉండగా, రెండో అధ్యాయంలో మానవ సంబంధాలు, తాత్వికదృష్టి, పురాస్మృతి వంటి అంశాలు, మూడో అధ్యాయంలో తల్లిదండ్రులకూ శిశువుకూ మధ్య అనుబంధం వ్యక్తీకరణ పొందాయి. ఐతే ఈ విభజన గాని, ఒక్కొక్క భాగంలోని కవిత్వంలోని ప్రధాన ఇతివృత్తాలు అనే విశ్లేషణ గాని మన సౌలభ్యం కోసమే తప్ప ఈ కవిత్వం ఇటువంటి విభజనలకు లోబడేది కాదనిపిస్తుంది.

'సామాజిక కవిత్వం వేరు, ఆత్మాశ్రయ కవిత్వం వేరు' అని తెలుగు సాహిత్యంలో కొంతకాలం కింద సాగిన అనవసర చర్చ నేపథ్యంలో ఆ తేడా ఉండదనీ, వస్తువు ఏదయినా అది సామాజిక సందర్భంలో చెపుతున్నారా, సమాజంతో సంబంధం లేని స్థితి ఉంటుందని భ్రమపడి చెపుతున్నారా అనేదే ప్రధానమనీ వంశీకృష్ణ కవిత్వం మరొకసారి చూపుతున్నది. నిజానికి కవిత్వం మాత్రమే కాదు. ప్రతి వ్యక్తీకరణలోనూ ఆత్మాశ్రయత స్థానమూ ఉంది. సామాజికతా స్థానమూ ఉంది. ఎటువంటి సామాజికత అయినా ఆత్మాశ్రయంగా వ్యక్తం కావలసిందే. ఎంత ఆత్మాశ్రయమనుకున్నా సామాజిక స్పర్శ

ఉండవలసిందే. ఆత్మాశ్రయ వ్యక్తీకరణగా ప్రతిఫలించని సామాజికతకు ఆమోదనీయ ఉద్వేగం ఉండదు. సామాజికత ప్రతిఫలించని ఆత్మాశ్రయత ఉండడమే కష్టం. ఉంటుందని అనుకున్నా దానికి అర్థమూ ఉండదు. సార్థకతా ఉండదు.

ఈ రెంటి మధ్యా లేని విభజనను ఊహించుకుని తెలుగు సాహిత్య విమర్శ ఎంతో విలువైన సమయాన్నీ శక్తినీ పోగొట్టుకుంది. సామాజికతకు ఎంతమాత్రం స్థానం లేదని, అంతా తమ వయ్యక్తికమేననీ కొందరు కవులు, విమర్శకులు భావించి, వాదించిన సందర్భంలో ఆ తప్పును సవరించడానికి మరికొందరు కవులు, విమర్శకులు మరొక కొసకు వెళ్లి "ఆత్మాశ్రయ" కవిత్వం ఉంటుందని ఒప్పుకుని, దాన్ని ఖండించడం జరగింది.

ఏ కవిలోనైనా, తనను తాను ఆత్మాశ్రయ అనుభూతి కవిగా భావించుకున్న కవిలోనైనా, సామాజికత నిర్వహించిన పాత్రను గుర్తించవచ్చు. తాను వయ్యక్తికతనూ, ఆత్మాశ్రయతనూ దూరం పెట్టి కేవలం సామాజికతనే పలికానని, తాను నిష్పాక్షిక, వస్తుగత సృజన చేశానని చెప్పుకున్న కవిలోనైనా స్వీయమానసిక అంశాన్ని గుర్తించవచ్చు.

ఈ అవగాహనతో దర్శించినప్పుడు వంశీకృష్ణ కవిత్వం అడుగడుగునా ఆత్మాశ్రయ సామాజిక కవిత్వం. ఈ కవిత్వంలో సామాజికం కాని వస్తువూ, ఆత్మాశ్రక్ష్మీంగా పలికించని వస్తువూ లేదు.

మరి ఒక సంపుటంగా వస్తున్న కవిత్వాన్ని కవే మూడు అధ్యాయాలుగా విభజించి చూపినప్పుడు, ఆయా అధ్యాయాలలో విభిన్న కవితావస్తువులను స్పృశించినట్టు కనిపిస్తున్నప్పుడు, ఒకే కవి రాయడం మినహా వీటి మధ్య ఏకసూత్రత ఏమిటి అని కూడ అనిపించవచ్చు. కాని ఈ కవితలన్నిటికీ, లేదా ఈ కవి అంతరంగానికి అంతః సూత్రంగా ఉన్న వాక్యం ఒకటి కనబడుతుంది.

*"ఈ కాలం అడిగిన కవితలు యివి*
*రాయకుండా వుండగలడా కవి"?*

అందువల్ల ఇవి వంశీకృష్ణ కవితలకన్న ఎక్కువగా ఈ కాలం అడిగిన కవితలు. కవి రాయకుండా ఉండలేకపోయిన కవితలు. అందువల్ల ఏకసూత్రత సాధించిన కవితలు.

'డబ్బుపిట్ట' వల్లా ఆ తర్వాతి కవిత్వం వల్లా వంశీకృష్ణకు ప్రపంచీకరణ వ్యతిరేక కవిగా పేరు వచ్చినట్టుంది గాని నిజానికి ఆయన కవిత్వం ఆ వస్తువుకు మాత్రమే పరిమితం కాదు. భావుకుడూ సున్నిత మనస్కుడూ అయిన కవి ఊహాశాలిత ఎక్కడెక్కడికి తీసుకువెళ్లే అవకాశం ఉంటే అక్కడికల్లా వంశీకృష్ణ ప్రయాణించారు. ఆ వస్తువైవిధ్యం ఆయన అభివ్యక్తిలో కూడ వైవిధ్యానికి కారణమయింది. కొన్ని వస్తువులకు తగినట్టుగా అక్కడక్కడ పాత డిక్షన్ అభివ్యక్తి కొనసాగినప్పటికీ, మరికొన్ని వస్తువులను బట్టి అక్కడక్కడ పూర్తిగా కొత్తదయిన డిక్షన్ కూడ వచ్చింది. అయితే ప్రపంచీకరణ వ్యతిరేక కవి అని

పేరు రావడం ప్రతికూల అంశమో, కవిత్వేతర అంశమో ఏమీ కాదు. ప్రపంచీకరణకు వ్యతిరేకంగా స్పందించడమంటే అట్టడుగున మనిషిగా స్పందించడమే.

ఎందుకంటే, ప్రపంచీకరణ అనే తటస్థమైన మాట కింద దాగిన సామ్రాజ్య వాదానికీ, దానికి మూలమైన పెట్టుబడిదారీ విధానానికీ మనిషి అంటే తెలియదు. కొనుగోలుదారు, అమ్మకందారు అనే ప్రత్యయాలు తప్ప మనిషి అనే ప్రత్యయం తెలియని అమానుష విధానాలు అవి. 'నీ నెత్తుటినీ చెమటనూ శ్రమశక్తిగా మార్చి ఎంత చౌకగా నాకు అమ్మగలవు, ఆ శ్రమశక్తితో నేను తయారుచేసిన సరుకులను ఎంత తక్కువగా కొనగలవు' అనే రెండు ప్రమాణాల మీద మాత్రమే అది మనుషులను పరిశీలిస్తుంది. అంటే మనిషిని సరుకుగా మాత్రమే, శ్రమశక్తి అనే సరుకుగా, కొనుగలోలు శక్తి అనే సరుకుగా మాత్రమే అది చూస్తుంది. అందువల్ల ప్రపంచీకరణ అనేదానికి మనిషితో, మనిషి ఉద్వేగాలతో, సంస్కృతితో, చరిత్రతో సంబంధం లేదు. దానికి తెలిసిందల్లా సరకు మాత్రమే. దాని చరిత్రకు ఇంకా సరిగ్గా ఐదువందల ఏళ్ళ నిండలేదు. కాని మానవజాతి వేల సంవత్సరాలుగా మనిషిని సంఘజీవిగా, మానవ సంబంధాల సమాహారంగా, సమష్టిలో భాగంగా చూస్తున్నది. ఆ వేల సంవత్సరాల మానవస్వభావ సంచితాన్ని తన హృదయంలో భాగం చేసుకోకపోతే మనిషి నిజమైన కవి కావడమే అసాధ్యం. వంశీకృష్ణ అందువలనే నిజమైన కవి.

ప్రపంచీకరణను వ్యతిరేకిస్తున్నాడంటేనే మనిషిని సరుకుగా మార్చే అమానుష పద్ధతిని వ్యతిరేకిస్తున్నాడన్నమాట. మనిషిని మనిషికి తిరిగి ఇవ్వదలుచుకున్నాడన్నమాట. “జీవితంలోంచి డబ్బును కూడా ఎవరయినా రద్దు చేస్తే ఎంత బావుండును...” అని ఉద్యోగధర్మంగా నిత్యం డబ్బునే చూసే బ్యాంకు ఉద్యోగిగా ఉండి కూడ ప్రశ్నిస్తున్నాడు అంటేనే మానవ సహజాతమైన సంఘ జీవితాన్ని, తోటి మనిషి పట్ల కరుణను, అనుతాపాన్ని మళ్లీ మనిషికి ఇవ్వడానికి అడ్డంకిగా ఉన్న పెట్టుబడిదారీ వస్తువును ప్రశ్నిస్తున్నాడన్నమాట. పెట్టుబడిదారీ మాయను ప్రశ్నిస్తున్నాడన్న మాట. ఇవాళ్టి ప్రపంచీకరణ అనే మన్మోహన మాయారూపాన్ని ప్రశ్నిస్తున్నాడన్నమాట.

అందువల్లనే ఈ కాలం కవికి అనివార్యమైన వస్తువయిన ప్రపంచీకరణ వంశీకృష్ణకు కూడ వస్తువయింది. అందులో కూడ ప్రపంచీకరణ బహురూపాల గురించీ, బహుముఖాల గురించీ వంశీకృష్ణకు అవగాహన ఉంది. కనుక అదే ఇతివృత్తం మీద ఎన్నో కవితలున్నా ఒక్కో కవిత ఒక్కో ముఖాన్ని దర్శిస్తుంది, దృశ్యమానం చేస్తుంది.

అలాగే ప్రపంచీకరణకూ రాజ్యహింసకూ ఉన్న సంబంధాన్ని కూడ వంశీకృష్ణ సరిగా గుర్తించారు. ప్రపంచీకరణ మనుషుల మధ్య సంబంధాలను సరుకుల మధ్య సంబంధాలుగా మారుస్తుంది గనుక, తప్పనిసరిగా ఘర్షణను పెంచుతుంది.

అమానుషత్వాన్ని పెంచుతుంది. స్వార్థాన్ని పెంచుతుంది. నిరాదరణను పెంచుతుంది. హింసను పెంచుతుంది. కనుక తప్పనిసరిగా ప్రపంచీకరణను తలకెత్తుకున్న రాజ్యం సంక్షేమభావనను వదిలి ఇతోధికంగా పోలీసు రాజ్యం కావలసిందే. అందుకే ప్రపంచీకరణను నిజంగా వ్యతిరేకించే వారెవరయినా రాజ్యహింసనూ వ్యతిరేకించ వలసిందే.

ప్రపంచీకరణకు పునాదిగా ఉన్నది అన్ని వనరుల విచ్చలవిడి దోపిడీ. ఇందులో ప్రధానమైనది ప్రకృతి వనరుల దోపిడీ. అది అనివార్యంగా ప్రకృతి విధ్వంసానికి దారి తీస్తుంది. కనుక ప్రపంచీకరణ ప్రమాదం పట్ల సున్నితంగా స్పందించే కవి తప్పనిసరిగా ప్రకృతి గురించీ, విధ్వంసం గురించీ రాయవలసిందే.

ప్రపంచీకరణకు మూలకారణమైన పెట్టుబడిదారీ విధానంలో అంతర్భాగం అసమానాభివృద్ధి. కేవలం వర్గాల మధ్య అసమానత, అంతరాలు మాత్రమే కాదు, దోపిడీ చేసే దేశాలు, దోపిడీకి గురయ్యే దేశాలు. వనరులను కొల్లగొట్టే దేశాలు, వనరులను ఇతరులకు అప్పగించకతప్పని దేశాలు. ఇలా వలసపాలన కాలంలో ఉండిన సూత్రం క్రమక్రమంగా ప్రాంతాల మధ్య కూడ అసమానతలకు, దోపిడీ సంబంధాలకు దారితీస్తుంది. అదే పెట్టుబడిదారీ అభివృద్ధి నమూనా. ప్రతి అభివృద్ధి చెందిన దేశానికీ, ప్రాంతానికీ ఒక దోపిడీకి అవకాశం ఇచ్చే ప్రాంతం, ఇంటి పెరడు, హింటర్ లాండ్ ఉండాలి. ఆర్థికంగా మాత్రమే కాక, రాజకీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా అటువంటి హింటర్ లాండ్ తెలంగాణ. భౌగోళికంగా సరిహద్దు మీద ఉన్న వంశీకృష్ణ చైతన్యం వల్ల తెలంగాణ పక్షం తీసుకున్నారు.తెలంగాణ ఆకాంక్షను ఒక ఆధిపత్య సంస్కృతికి వ్యతిరేకతగా గుర్తించి, ప్రపంచీకరణనూ, ప్రకృతి విధ్వంసాన్నీ, రాజ్యహింసనూ ఖండించినట్టే తెలంగాణపై దాడినీ ఖండించారు. ఆ దృక్పథం వల్లనే పోలవరం గురించీ రాయగలిగారు.

ఇదంతా దేవుడి పాలనలో అనే వాచ్యమైన, స్పష్టమైన, నిర్దిష్టమైన ప్రపంచీకరణ వ్యతిరేక "రాజకీయ కవిత్వ"మైతే, 'ఆమెలో ఒక పూలతోట ఉండేది', 'చిత్రనిద్ర' అనే రెండు భాగాలు "రాజకీయేతరమైనవి"గా కనబడుతూ, సారాంశంలో రాజకీయ దృక్పథాన్ని పట్టి ఇచ్చే కవితలు. అవి కవి తాత్వికతను సాంద్రంగా చూపేవి. ఇక్కడ ఎక్కువ కవితలు మానవ సంబంధాల గురించి రాసినట్టు, ప్రకృతిమీదా, స్త్రీ మీదా, తాత్విక చింతన మీదా, పురాస్మృతిమీదా, శిశువుల మీదా రాసినట్టు కనబడతాయి. కాని ఇక్కడ మారినది వస్తువూ, శిల్పమూ మాత్రమే గానీ ప్రపంచీకరణను వ్యతిరేకించడానికి పునాది ఐన మానవీయ తాత్విక దృక్పథమే ఇక్కడా ఉంది.

ఈ రెండు భాగాల కవితలు మొదటి భాగసు కవితల కన్న ఎక్కువ సాంద్రంగా, గాఢమైన అభివ్యక్తితో ఉన్నాయి. 'నదిమీద వాన', 'నీటిబుడగ... గాలి తరగ', 'వెన్నెల స్నానం', 'ఉదాహరణకి', 'రెండు హృదయాలు ఒక సంభాషణ', 'జీవితం', 'చీకటి భాష వెనుక' లాంటి కవితలు కవి ఎంత ఆర్ద్రమైన, సున్నితమైన, వినూత్నమైన అభివ్యక్తిని పలికించగలడో సాక్ష్యమిస్తాయి.

'చిత్రనిద్ర' శీర్షిక కింద ఉన్న పన్నెండు కవితలూ శైశవగీతాన్ని ఆలపించే మధురస్వరాలు. కాకపోతే ఒకటే లోటు. పదకొండు కవితల లలిత గీతపు తంత్రి హఠాత్తుగా తెగిపోయినట్టు పన్నెండో గీతం 'పాప పోయింది'. ఆ కవిత కూడా ఎంత ఆర్ద్రంగా, కవితాత్మకంగా ఉన్నా, బహుశా వాస్తవికమే అయినా, దానితో ముగియడం నాలాంటి ఆశావాద పాఠకులకు ఒక అఘాతం.

వంశీకృష్ణ వంటి సున్నితమైన స్పందనలు ఉన్న బుద్ధిజీవి కూడ ఉగ్రవాదం అనే మాట తరచుగా వాడడం, అఫ్జల్ గురును ఉరి తీయాలన్నట్టు రాయడం చూస్తే పాలకవర్గ భావజాలం మనం అంగీకరించని భావాలను కూడ అసంకల్పితంగానే మన చైతన్యంలో ఎలా భాగం చేస్తుందో అర్థమవుతుంది. పైగా అఫ్జల్ గురు ప్రస్తావన వినాయక్ సేన్‌కు శిక్ష సందర్భంలో చప్పడం సరైన పోలిక కూడ కాదు.

అట్లాగే భారత ప్రభుత్వం చేస్తున్న, చేయని పనులను వివరించిన కవే 'నీ పేరు అసలు సిసలు కొయ్యగుర్రం' అనడం అన్వయానికి కుదరదు. కొయ్యగుర్రం ఏదో చేస్తున్నట్లు నటిస్తూ ఏమీ చేయని వస్తువుకు చిహ్నం. కాని ఇక్కడ కొయ్యగుర్రం అనడానికి ముందే 'దాని ఒళ్లంతా నెత్తుటి మడుగులు' అన్నప్పుడు, అది ఏమీ చేయలేదని అనడం కుదరదు.

అట్లాగే 'ఎడారి' కవితలో 'ఇంద్రధనుస్సులు తాకక మేఘమాల ఒట్టిపోతున్నది' అన్నప్పుడు ప్రకృతి సహజమైన క్రమాన్ని తిరగేయడం అన్వయానికి అందడం లేదు. అదే కవితలో మిగిలిన నాలుగు చరణాలలో క్రమాన్ని పాటించినప్పుడు, ఈ ఒక్క చరణంలో క్రమం మారడం కవితా నిర్మాణానికి కూడ సరిపోదనిపిస్తుంది.

అయితే ఇవి చాల చిన్న లోపాటు. అవి కూడ లేకపోతే బావుండుననే ఆలోచన తప్ప వంశీకృష్ణ కవిత్వానికి వాటి వల్ల వచ్చిన ప్రమాదమేమీ లేదు. ఇప్పటికే కవిగా, కథకుడిగా, ఆర్ద్రమైన, సున్నితమైన భావుకుడిగా తెలుగు సాహిత్యలోకంలో తనదైన స్థానం సృష్టించుకున్న వంశీకృష్ణ కొత్త కవితా సంపుటానికి సాదరంగా స్వాగతం చెపుతూ ఈ వంశీగానం నిరంతరాయంగా సాగాలని ఆకాంక్షిస్తూ...

హైదరాబాద్, **– ఎన్.వేణుగోపాల్**

మేడే 2011.

# కవితా క్రమం

## అధ్యాయం- 1: దేవుడి పాలనలో...!

1. ఇటలీ నుండి ఇండియా ఎంతదూరం? ........ 15
2. అవును మళ్లీ ప్రేమ గీతమే... ........ 17
3. ఎవరి భూమి యిది? ........ 20
4. మనకూ ఉన్నాడు ఒక జేమ్స్‌బాండ్ ........ 21
5. ఒక్క చినుకు వర్షించవే...! ........ 23
6. వర్షాకాలంలో ఒక మబ్బు ........ 25
7. ఈ కాలం కవిత ........ 27
8. అవును.. తన పేరు భారతదేశం ........ 29
9. 'ఉచిత భోజనం' అను ఫ్రీ లంచ్ కథ ........ 31
10. అతడి నెత్తురు ........ 33
11. కొంతమంది స్త్రీలు - కొన్ని అక్షరాలు ........ 35
12. యువ భారతం ........ 37
13. తెలంగాణా నాటకం - 2 ........ 39
14. ఇప్పుడిక... ........ 42
15. నలుగురినీ విని... ........ 43
16. దేవుడి పాలనలో... ........ 45
17. ఇది ఒక కామా...! ........ 47
18. ఎ.ఐ.సి.సి ........ 49
19. కొంతమంది ప్రజలు.. కొన్ని ప్రతిమలు ........ 51
20. ఇరానీ మరణం ........ 55
21. యే షహర్ హమారా! ........ 57
22. వన్నీ నేలపై...! ........ 60
23. ఒక దేశం రెండు పద ప్రయోగాలు ........ 62

## అధ్యాయం- 2: ఆమెలో ఒక పూలతోట వుండేది


1. నది మీద వాన ........................................ 67
2. నీటి బుడగ.. గాలి తరగ ........................................ 69
3. వెన్నెల స్నానం ........................................ 71
4. ఉదాహరణకి ........................................ 73
5. త్రిషాదం ........................................ 75
6. ఆమెలో ఒక పూలతోట వుండేది ........................................ 77
7. రెండు హృదయాలు ఒక సంభాషణ ........................................ 79
8. ఎడారి ........................................ 80
9. జీవితం ........................................ 81
10. మాధ్యమం ........................................ 82
11. చివరాఖరికి... ........................................ 83
12. చీకటి భాష వెనుక ........................................ 85
13. జీవితం ఒక అలవాటు ........................................ 87
14. అష్టమ స్వరం ........................................ 89
15. వాడి నిద్ర ........................................ 91


## అధ్యాయం- 3: చిత్ర నిద్ర


1. ఆమెను చూస్తున్నప్పుడల్లా... ........................................ 95
2. కన వేడుక ........................................ 96
3. మౌన భాష ........................................ 97
4. చిత్ర నిద్ర ........................................ 98
5. బెంగ ........................................ 99
6. వెన్నెల చెట్టు ........................................ 100
7. ప్రేమాంకురం ........................................ 101
8. అవును కదా...! ........................................ 102
9. ఇంగ్లీషు నేర్పాలి ........................................ 103
10. మంచు ముద్ద ........................................ 104
11. నిరీక్షణ ........................................ 105
12. పాప పోయింది ........................................ 106

వంశీకృష్ణ కవిత్వం ........................................ 109

# ఇటలీ నుండి ఇండియా ఎంతదూరం?

"చచ్చిన గుర్రం"[1] పైన చెప్పలేనంత ప్రేమ
బతికిన మనిషిపైన పట్టలేనంత ద్వేషం
భారత ప్రభుత్వమా...
'సహనాభవతు సహనౌభునక్తు' శాంతి మంత్రం
నువ్వు మర్చిపోయి చాలాకాలమయింది.

ఎంత అన్యాయమయినా
'అఫ్జల్‌గురు'[2] ను ఉరితియ్యం
ఎంత న్యాయమయినా
"వినాయక్‌సేన్"[3] ను వదిలివేయం.
భారత ప్రభుత్వమా...
మన చట్టాలను మనమే ఉల్లంఘిస్తాం
మన నైతికత మీద మనమే తీర్పులు చెప్తాం
తన పిల్లలను తనే తినే విషనాగు సంతతి మనది.
రుజాగ్రస్త వ్యవస్థ మనది.

ఇటలీ నుండి
ఇండియాకు ఎంత దూరం?
"అట్టావియో ఖత్రోచి"[4] నుండి
"ఛత్తీస్‌ఘడ్ సేన్"కు వున్నంత దూరం.
భారత ప్రభుత్వమా...!
నువ్వు రెడ్ కార్నర్ మాత్రమే ఎత్తి వేయలేదు.
రెడ్ కార్పెట్ పరిచావు కూడా...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1002**

* * *